# ప్రతినెలా రూ.7వేల కోట్ల వడ్డీ చెల్లింపు అబద్ధం

## ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు



రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని, ప్రతినెలా రూ. 7వేల కోట్లను రుణాలపై వడ్డీల కోసం చెల్లిస్తున్నట్లు ప్రభుత్వం చెప్పడం పచ్చి అబద్ధమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. 'ఎక్స్' వేదికగా శుక్రవారం ఈ అంశంపై ఆయన స్పందించారు. "తెలంగాణ

-4 లో


# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శనివారం 30 ఆగస్టు 2025 పేజీలు 8


- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి పిర్యాదు మేరకు స్పందించిన హైడ్రా..
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాలతో ఉస్మాన్‌కుంటను సందర్శించిన ఎస్పీ..
- చెరువు ఆక్రమణపై స్థానిక తహశీల్దార్ మతీన్‌ని ప్రశ్నించిన హైడ్రా అధికారులు..
- పత్రికల్లో వచ్చే కథనాలు నిరాధారమైనవని తహశీల్దార్ మతీన్ సమాధానం..



గాగిల్లాపూర్ ప్రణీత్ ప్రణవ్ వెంచర్‌లో ఉస్మాన్‌కుంట..



# గాగిల్లాపూర్ ఉస్మాన్‌కుంటను... సందర్శించిన హైడ్రా ఎస్పీ అశోక్

## ఉస్మాన్ కుంటపై సమగ్ర సర్వే చేయాలని ఆదేశం..



**దుండిగల్, పెన్ పవర్, ఆగస్టు 29:** దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ లోని ఉస్మాన్‌కుంట,214 ప్రభుత్వ భూమి కబ్జాలపై సంపూర్ణ సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని హైడ్రా ఎస్పీ అశోక్ నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖలను ఆదేశించారు.. కుత్బుల్లాపూర్ బీజేపీ నేతలు, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి పిర్యాదు మేరకు, హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి విచారణకు ఆదేశించారు.. శుక్రవారం హైడ్రా ఎస్పీ అశోక్ ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి గాగిల్లాపూర్‌లోని వెంకట ప్రణీత్ డెవలపర్స్ నిర్మిస్తున్న ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్కును పరిశీలించారు. ఉస్మాన్‌కుంట ఎఫ్‌టిఎల్, బఫర్ స్థలంతో పాటు ఉస్మాన్‌కుంట ఫీడర్ చానల్‌ను పరిశీలించారు. ప్రభుత్వ భూమి 204, 214 కబ్జాలపై తహసిల్దార్ మతిన్‌ను ప్రశ్నించారు..! అందుకు ప్రభుత్వ భూమి కబ్జా అయ్యిందనే విషయాన్ని దుండిగల్ తహశీల్దార్ మతీన్‌తో ప్రస్తావించగా..! తహశీల్దార్ దిమ్మతిరిగే సమాధానం పలు అనుమానాలకు తావిస్తోంది.. కేవలం అరోపణలే అంటూ కొట్టి పారేశారు.. ప్రభుత్వ భూమి కబ్జాపై సర్వే చేస్తామని తెలిపారు. ఓ వైపు కబ్జాలు జరుగుతున్నాయి పత్రికల్లో

వార్తా కథనాలు వస్తుంటే ఇదేమిటని వెంటనే ప్రభుత్వ భూముల కబ్జాపై సర్వే చేయాలని ఆదేశించారు. ఇక ఉస్మాన్‌కుంట ఎఫ్‌టిఎల్ బఫర్, కట్ట బఫర్, ఫీడర్ చానల్ బఫర్‌పై "డీజీపీఎస్" సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో మతిన్, కమిషనర్ వెంకటేష్ నాయక్, ఇరిగేషన్ డీ ఈ ఈ ఉదయ్ భాస్కర్, ఏ ఈ స్వప్న, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలి

## 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు

**హైదరాబాద్ పెన్ పవర్:** జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ.7వేల కోట్లు నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఢిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరపున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ.2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

# అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..!

## ఘట్కేసర్ తహశీల్దార్ కార్యాలయంలో వివిధ సర్టిఫికేట్‌ల దరఖాస్తుల పరిశీలన..

- మేడ్చల్ జిల్లా అడిషనల కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఘట్కేసర్ ఎమ్మార్వో ఆఫీసు తనిఖీ..
- పెండింగ్‌లో ఉన్న భూ భారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిశీలనపై దృష్టి..
- కార్యాలయంలో వివిధ ధృవీకరణ పత్రాలకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించారు..
- రెవెన్యూ రికార్డులను, పరిపాలన పరమైన రిజిష్టర్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు..
- ఏదులాబాదు చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు..

-2 లో



ఏదులాబాద్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

- మేడ్చల్ జిల్లా అడిషనల కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఘట్కేసర్ ఎమ్మార్వో ఆఫీసు తనిఖీ..
- పెండింగ్‌లో ఉన్న భూ భారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిశీలనపై దృష్టి..
- కార్యాలయంలో వివిధ ధృవీకరణ పత్రాలకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించారు..
- రెవెన్యూ రికార్డులను, పరిపాలన పరమైన రిజిష్టర్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు..
- ఏదులాబాదు చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు..

ఏదులాబాద్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..




# అడిషన్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..!

ఘట్కేసర్ తహశీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ తనిఖీలు..



## ఘట్కేసర్ తహశీల్దార్ కార్యాలయంలో వివిధ సర్టిఫికేట్‌ల దరఖాస్తుల పరిశీలన..






తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తుల పరిశీలన..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 29:** రెవెన్యూ సదస్సులు, భూ భారతి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.. శుక్రవారం జిల్లాలోని ఘట్కేసర్ మండలంలో పర్యటించిన సందర్భంలో, తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టారు.. కార్యాలయంలో వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబందనలకు అనుగుణంగా వెంటనే జారీ చేయాలని ఆయన సూచించారు.. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో మరియు భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చి వాటి సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌లను ఆదేశించారు. ఘట్కేసర్ మండలం పరిధిలో పరిష్కారం కాని దరఖాస్తులను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. రెవెన్యూ రికార్డులను, పరిపాలన పరమైన రిజిష్టర్లను ఆయన పరిశీలించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కుల, లోకల్ (స్థానికత) ధృవీకరణ పత్రాలు, ఆదాయం, ఇతరత్రా సర్టిఫికెట్ల జారీ నిమిత్తం చేసుకున్న దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు.. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోపు సర్టిఫికెట్లను జారీ చేయాలని ఆదేశించారు.. సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.. పరిపాలన పరమైన ఫైళ్ళను పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో అవసరమైతే క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల గురించి ఎమ్మార్వోను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మీ సేవ ద్వారా జారీ చేసే సర్టిఫికెట్ల గురించి ఆరా తీస్తూ, సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించి ధృవీకరణ పత్రాలు జారీ చేయాలన్నారు.. అనంతరం ఘట్కేసర్ మున్సిపల్ కమీషనర్ రాజేష్‌తో కలిసి ఏదులాబాదు చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారలకు అవసరమైన సలహాలు, సూచనలు అదనపు కలెక్టర్ అందించారు.


ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తహశీల్దార్ రజిని, డిప్యూటీ తహశీల్దార్ రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ ఆదిత్య, సర్వేయర్ రూపా, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..సమస్యలన్నీ పరిష్కరిస్తాం: మంత్రి వివేక్ వెంకటస్వామి



**హైదరాబాద్ పెన్ పవర్:**మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ లో కార్యకర్తల భేటీలో పాల్గొన్న ఆయన.. మైనార్టీల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పారు. అందరికీ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఒక్క సారి హామీ ఇచ్చామంటే తప్పకుండా నెరవేరుస్తామన్నారు. రహమాత్ నగర్ లో రూ. 20 కోట్ల పనులు మంజూరు చేశామన్నారు. తొందలోనే ఆ పనులు మొదలుపెడతామని చెప్పారు. రహమత్ నగర్ లో ఉన్న శ్మశాన వాటిక సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు మంత్రి వివేక్. ఈ విషయం గురుంచి కలెక్టర్, వక్ఫ్ బోర్డు చైర్మన్ తో మాట్లాడి స్థలం కోసం సర్వే చేయమని ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. తొందరలోనే మీకు మంచి కబారస్థాన్ నిర్మాణం చేస్తామన్నారు. మంచి స్థలం రోడ్డు సమస్య లేకుండా కబారస్థాన్ నిర్మిస్తామన్నారు. మైనార్టీల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందన్నారు.

## హైదరాబాద్ లో దంచికొడుతోన్న వర్షం.. వాహనదారులు జాగ్రత్త




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో వర్షం దంచి కొడుతోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, హైటెక్ సిటీ, కొండాపూర్, లింగంపల్లి, కూకట్ పల్లి, ఎర్రగడ్డ,సనత్ నగర్, అమీర్ పేటర్,పంజాగుట్ట, ఖైరతాబాద్, సికింంద్రాబాద్, మొహదీపట్నం కురిసింది.అల్వాల్, బోయిన్ పల్లి, బాలానగర్ వంటి ప్రాంతాల్లో భారీ వర్షం పడుతోంది. భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాల్లో రోడ్లపై నీరు చేరింది. ఆఫీసుల నుంచి ఇంటికి వెళ్లే సమయం కావడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుత్బుల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. సుచిత్ర, కొంపల్లి, గండిమైసమ్మ, దుండిగల్, మల్లంపేట్, బౌరంపేట్, బహదూర్ పల్లి, సూరారం, చింతల్, జీడిమెట్ల , షాపూర్ నగర్, గాజులరామారంలో వాన పడుతోంది. ఉప్పల్ ఏరియాలో భారీ వర్షం కురుస్తోంది. ఉప్పల్, బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రాంతాలలో ఉన్నట్లుండి వాన ఊపందుకుంది. అదే విధంగా తార్నాక, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్ ఏరియాల్లో కూడా వర్షం కురుస్తోంది. సికింద్రాబాద్ ప్రాంతంలో కూడా వర్షం ప్రారంభమైంది. సికింద్రాబాద్, పరేడ్ గ్రౌండ్స్ ఏరియాల్లో వర్షం కురుస్తుండటంతో ట్రాఫిక్ జాం అయ్యింది. అటు తెలంగాణ వ్యాప్తంగానూ మూడు రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి. కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. జనజీవనం స్థంభించిపోయింది.

# ఎంతపని చేశావు చిట్టీ.. హైదరాబాద్‌లో ప్రియుడితో కలిసి భర్తను చంపి.. నిద్రలోనే చనిపోయాడనీ పోలీసులకు ఫోన్..




**హైదరాబాద్ పెన్ పవర్:**భార్యలను చంపే భర్తలు.. భర్తలను చంపే భార్యలు.. ఈ మధ్య ఎక్కడ చూసినా ఇవే ఘటనలు. కట్నం కోసం కొందరు.. వివాహేతర బంధం కోసం మరికొందరు.. చంపుకుంటూనే ఉన్నారు. మూడు ముళ్లు.. ఏడు అడుగులు.. ఈ మాటలకు ఇప్పుడు విలువలేకుండా పోయింది. శుక్రవారం (ఆగస్టు 29) హైదరాబాద్ లో ఇలాంటి మరో ఘటన వెలుగులోకి రావడం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది ఈ దారుణ ఘటన. సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోదండరాం నగర్ రోడ్ నెం. 7లో జెల్లెల శేఖర్ (40), చిట్టి(33) కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. చిట్టీ గత కొద్ది కాలంగా ఓ వ్యక్తితో వివాహేతర బంధం కొనసాగిస్తోంది. గురువారం (ఆగస్టు 28) రాత్రి తన ప్రియుడుతో కలసి భర్తను హతమార్చింది చిట్టి. ఆ తర్వాత డౌట్ రాకుండా ఉండేందుకు మధ్యాహ్నం పోలీసులకు ఫోన్ చేసింది. రాత్రి నిద్రలోనే తన భర్త శేఖర్ చనిపోయినట్లు 100 కు ఫోన్ చేసింది. సమాచారం తెలుసుకున్న సరూర్ నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. భార్య చిట్టిపై అనుమానంతో తమదైన శైలిలో విచారించగా.. తన ప్రియుడు తో కలిసి భర్త ను హత్య చేసినట్లు ఒప్పుకుంది. దీంతో చిట్టీని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ప్రియుడు పరారీలో ఉన్నాడు. ఈ ఘటనపై సరూర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి శేఖర్ మృత దేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

# పాప హాస్టల్లో.. బాబు చవితీ వేడుకలో.. టైమ్ చూసి భర్తను లేపేసిన చిట్టీ.. సరూర్ నగర్ హత్య కేసులో సంచలన విషయాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ సరూర్ నగర్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. వృత్తి రీత్యా డ్రైవర్ అయిన భర్త.. డ్రైవింగ్ కోసం వెళ్లిన సమయంలో ప్రియుడితో వివాహేతర సంబంధం నడిపిస్తూ.. ఎలాగైనా భర్త అడ్డు తొలగించుకోవాలనుకుంది.


అందుకోసం టైమ్ కోసం ఎదురు చూస్తూ.. వినాయక చవతి అందుకు పర్ఫెక్ట్ టైమ్ అని భావించింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో.. రాత్రిపూట భర్తకు స్పాట్ పెట్టేసింది. గురువారం (ఆగస్టు 28) రాత్రి జరిగిన ఈ మర్డర్ కేసులో మరిన్ని సంచలన విషయాలను వెల్లడించారు పోలీసులు.

పోలీసుల చెప్పిన వివరాల ప్రకారం.. నిందితురాలు చిట్టి (33) అనే వివాహితకు, భర్త శేఖర్ (40) తో 16 ఏళ్ల క్రితం పెళ్లయ్యింది. వీళు గత కొన్నేండ్లుగా సరూర్ నగర్ లోని కోదండరాంనగర్ లో నివాసం ఉంటున్నారు. భర్త శేఖర్ భర్త వృత్తి రీత్యా కారు డ్రైవర్. వీళ్లకు ఒకపాప (16), బాబు (13) ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త వృత్తి పై బయట ప్రదేశాలకు వెళ్ళినప్పుడు హరీష్ అనే యువకుడి తో అక్రమ సంబంధం పెట్టుకుంది భార్య చిట్టి. భార్య వ్యవహారం తెలిసిన భర్త.. చిట్టిని పలుమార్లు నిలదీయడమే కాకుండా మందలించాడు. దీంతో భర్త తనకు అడ్డు వస్తున్నాడని భావించిన చిట్టి.. భర్తను లేపేసేందుకు ప్లాన్ వేసుకుంది.

అందుకోసం ప్రియుడితో కలిసి భర్త అడ్డు తొలగించుకోవాలని భావించి గురువారం ( ఆగస్టు 28) అనువైన సమయంగా ఫిక్సయ్యారు. ఎలాగో పాప హాస్టల్లో ఉంటుంది. వినాయక చవితి కావడంతో బాబు మండపం దగ్గర నిద్రిస్తూ ఉంటాడు. కాబట్టి గురువారం రాత్రి సరైన సమయంగా భావించి ప్రియుడిని రమ్మంది.

# తెలంగాణ విజిలెన్స్ కొత్త డీజీగా విక్రమ్ సింగ్ మాన్

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ విజిలెన్స్ కొత్త డీజీగా విక్రమ్ సింగ్ మాన్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆగస్టు నెలాఖరులో కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి రిటైర్ కానుండటంతో ఆయన స్థానంలో విక్రమ్ సింగ్ మాన్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నగర అదనపు కమిషనర్ గా పనిచేస్తున్న విక్రమ్ సింగ్ మాన్ ఇక నుంచి విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ కు డీజీగా ఉండనున్నారు.



# తెలంగాణలో 2 లక్షల 20 వేల ఎకరాల్లో పంట నష్టం.. కామారెడ్డిలో 77 వేల ఎకరాలు..ఏ జిల్లాలో ఎంత నష్టం అంటే?

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో గత మూడు రోజులుగా అత్యంత భారీ వర్షాలు పడుతున్నాయి. గత మూడు రోజులుగా మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిజామాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడుతున్నాయి. జనజీవనం అస్తవ్యవస్థమయ్యింది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు తెగిపోతున్నాయి.ఊర్లకు ఊర్లు మునిగిపోయాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయాయి. రోడ్లు కొట్టుకుపోయాయి. వేలాది ఎకరాల్లో పంట నష్టపోయింది.రైతులు తీవ్రంగా నష్టపోయారు. భారీ వర్షాల కారణంగా పంట నష్టాలపై ఆగస్టు 29 ప్రాథమిక రిపోర్ట్ విడుదల చేసింది వాతావరణ శాఖ. ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలు రాష్ట్ర వ్యాప్తంగా పంటలకు తీవ్ర నష్టం కలిగించాయని తెలిపింది. వ్యవసాయ శాఖ విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం మొత్తం 28 జిల్లాల్లో 2 లక్షల 20 వేల443 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని... రాష్ట్రవ్యాప్తంగా లక్షా 43 వేల 304 మంది రైతులు నష్టపోయారని వ్యవసాయశాఖ అంచనా వేసింది.

అత్యధికంగా కామారెడ్డి, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో పంటల నష్టం ఎక్కువగా నమోదైంది. కామారెడ్డి జిల్లాలోనే 77 వేల394





ఎకరాల పంటలు దెబ్బతిన్నాయి. మెదక్ జిల్లాలో 23 వేల169 ఎకరాలు, ఆదిలాబాద్‌లో 21 వేల276 ఎకరాలు,
నిజామాబాద్‌లో 18 వేల 417 ఎకరాలు, కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లాలో 15 వేల 317 ఎకరాల్లో పంటలు నష్టపోయాయి. ఆ తర్వాత అత్యధికంగా నష్టపోయిన జిల్లాల్లో మంచిర్యాల,ఖమ్మం, నిర్మల్, సూర్యపేట, సిద్దిపేట సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, గద్వాల ,పెద్దపల్లి, వనపర్తి, భూపాలపల్లి, మహబూబ్ నగర్ , ములుగు,సిరిసిల్లా, నాగర్ కర్నూల్, నల్గొండ, జగిత్యాల రంగారెడ్డి, కరీంనగర్, మేడ్చల్, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాలు ఉన్నాయి.
జిల్లాల వారీగా
చూస్తే వరి పంట అత్యధికంగా దెబ్బతింది. మొత్తం 1.09 లక్షల ఎకరాలు వరి నీట మునిగింది. పత్తి 60 వేల ఎకరాలు నష్టం చవిచూసింది. మెక్కజొన్న 16 వేల ఎకరాలు, వేరుశనగ 20వేల 900 ఎకరాల్లో దెబ్బతింది. సోయాబీన్, టమాట, మిర్చి, మినుములు, ఇతర హార్టికల్చర్ పంటలు కూడా గణనీయంగా దెబ్బతిన్నాయని తెలిపింది.

# JioPC రివీల్ చేసిన ఆకాష్ అంబానీ.. జస్ట్ మీ టీవీని కంప్యూటర్ లాగా వాడొచ్చు తెలుసా..?

**హైదరాబాద్ పెన్ పవర్:** రిలయన్స్ గ్రూప్ టెలికాం వ్యాపార విభాగమైన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ చైర్మన్ అకాశ్ అంబానీ. అంబానీ పెద్ద కుమారుడైన ఆకాష్ ఈ కంపెనీ పగ్గాలు అందుకున్న తర్వాత యూజర్లను పెంచటంతో పాటు అనేక ఇతర సేవల్లోకి జియోను విస్తృతంగా విస్తరించటం జరిగింది. దేశంలో 50 కోట్ల మంది యూజర్లు కలిగిన కంపెనీగా జియోను కేవలం దశాబ్ధకాలం కంటే తక్కువలోనే రూపాంతరం చెందేలా చేయటం వెనుక జరుగుతున్న టెక్ మ్యాజిక్ క్రెడిట్ అంబానీ కుటుంబానికి దక్కింది. (ఆగస్టు 29న) జరిగిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏజీఎంలో రెండు విప్లవాత్మకమైన డిజిటల్ సొల్యూషన్స్‌ను ప్రకటించారు ఆకాష్ అంబానీ. వాటిలో ఒకటి ఈ జియోపీసీ పూర్తిగా క్లౌడ్ ఆధారిత వర్చువల్ కంప్యూటర్ సర్వీస్. ఇక రెండవది భారతదేశంలోని ప్రజల అవసరాల కోసం డిజైన్ చేయబడిన ఏఐ పవర్డ్ వేరబుల్ ఎకోసిస్టమ్ జియోఫ్రేమ్స్.

**జియోపీసీ ఎలా పనిచేస్తుంది:**

ప్రజలు తమ ఇంట్లోని టీవీనే కంప్యూటర్‌గా మార్చుకునేందుకు తమ




జియోపీసీ సేవలు ఉపయోగపడతాని ఆకాష్ అంబానీ వెల్లడించారు. టీవీ స్క్రీన్ ఏదైనా నిమిషాల్లో దానిని ఏఐ రెడీ కంప్యూటర్ గా మార్చేందుకు జియోపీసీ టెక్నాలజీ దోహదపడుతుందని చెప్పారు ఆకాష్. ఇందుకోసం ప్రత్యేక కంపప్యూటర్ అక్కర్లేదని సాధారణ కీబోర్డును తమ జియో టీవీ సెట్ టాప్ బాక్సుకు కనెక్ట్ చేస్తే సరిపోతుందని చెప్పారు అంబానీ. దీంతో వర్చువల్ కంప్యూటర్ ఆన్ అవుతుందని ఎక్కడినుంచైనా దీనిని వినియోగించవచ్చని చెప్పారు ఆకాష్.
ఇది పూర్తిగా క్లౌడ్ సాంకేతికతతో పనిచేస్తుందని అందువల్ల ఎలాంటి ముందస్తు చెల్లింపులు లేకుండా.. సబ్ స్క్రిప్షన్ మోడల్ కింద వాడుకున్న దానికి పేమెంట్ చేయ్యొచ్చని చెప్పారు ఆకాష్ అంబానీ. జియోపీసీ ద్వారా యూజర్లు స్టోరేజ్, మెమరీ, ప్రాసెసింగ్ పవర్ అన్నీ రిమోట్‌గా అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. ఇక సెక్యూరిటీ, ఆన్-డిమాండ్ అప్‌డేట్స్ కూడా ఇందులో ఉంటాయి.

**జియోఫ్రేమ్స్:**

జియోఫ్రేమ్స్ అనేది ప్రత్యేకంగా భారత్ కోసం డిజైన్ చేసిన వేరబుల్ ఎకోసిస్టమ్. ఇందులో భారతీయ భాషలకు అనుకూలమైన మల్టీలింగ్వల్ ఏఐ వాయిస్ అసిస్టెంట్ సపోర్ట్ ఉంటుంది. వినియోగదారులు వాయిస్ ద్వారా డైరెక్ట్‌గా పరికరాన్ని ఆపరేట్ చేయవచ్చు. హెచ్‌డి ఫొటోలు తీయ్యొచ్చు, వీడియోలు రికార్డ్ చేసుకోవచ్చు అలాగే లైవ్ కి కూడా వెళ్లొచ్చని ఆకాష్ చెప్పారు. ఈ డేటా మొత్తం జియోఏఐ క్లౌడ్‌లో ఆటోమేటిక్‌గా స్టోర్ అవుతాయి.

## సీఎం రేవంత్ రెడ్డికి రూ.10 లక్షల చెక్ అందించిన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా



**హైదరాబాద్ పెన్ పవర్:** టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రూ.10 లక్షల విరాళాన్ని సీఎం సహాయనిధికి అందించారు. ఈ సందర్భంగా తన సొంత బ్యానర్ భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా, సందీప్ రెడ్డి వంగా పదిలక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. (ఆగస్టు 29న) జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చెక్కుని అందించారు సందీప్ రెడ్డి వంగా. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ఎడతెరుపు లేని భారీ వర్షాల కారణంగా ఎంతోమంది నష్టపోయారు. అందువల్ల దర్శకుడు సందీప్ రెడ్డి ఈ సహాయం అందించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి సహాయ నిధికి భద్రకాళి ప్రొడక్షన్స్ సంస్థ 10 లక్షల రూపాయల విరాళాన్ని అందించింది. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున దర్శకుడు సందీప్ రెడ్డి వంగా గారు, నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా గారు జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి ఆ మేరకు చెక్కునుతెలుగులో అర్జున్ రెడ్డి సినిమాతో ట్రెండ్ సెట్ చేశాడు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. టాలీవుడ్ లో హిట్ పడగానే బాలీవుడ్ కి మకాం మార్చి అక్కడ కూడా కబీర్ సింగ్, యానిమాల్ సినిమాలతో హిందీ ప్రేక్షకులను ఫిధా చేశాడు. ఈ క్రమంలోనే ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' అనౌన్స్ చేసి టాక్ అఫ్ ది ఇంటర్నేషనల్ గా మారాడు.స్పిరిట్ విషయానికి వస్తే.. ఇప్పటికే, ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ కూడా కంప్లీట్ చేసుకుంది. త్వరలో షూటింగ్ షురూ కానుంది. ఇందుకు సంబంధించిన సన్నాహాలు చకచకా జరుగుతున్నాయి. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ప్రభాస్ ఫ్యాన్స్. త్వరలోనే షూటింగ్ అప్డేట్ వచ్చే అవకాశం ఉంది.

## ప్రతినెలా రూ.7వేల కోట్ల వడ్డీ చెల్లింపు అబద్ధం

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రం ప్రతినెలా రూ.7వేల కోట్ల రుణవడ్డీ చెల్లిస్తోందంటూ ఇప్పటివరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు చేస్తున్న ప్రచారం అవాస్తవమని ఇటీవల కాగ్ నివేదిక స్పష్టంగా చెప్పింది. వాస్తవానికి గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు మాత్రమే. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణభారాన్ని ఎక్కువ చేసి చూపిస్తోంది. ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని ఆయన మరో ప్రకటనలో తెలిపారు. "ఈ వర్షాలతో పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగింది. ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా.. రూ.3,50,000 కోట్లతో 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ.1,50,000 కోట్లతో మూసీ సుందరీకరణ, రూ.225 కోట్లతో చేపట్టనున్న హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారు. ఇది ప్రజా పాలన కాదు' అని కేటీఆర్ ఆరోపించారు.

## రైతులకు మంత్రి తుమ్మల గుడ్ న్యూస్: యూరియా పంపిణీపై కీలక ప్రకటన



హైదరాబాద్ పెన్ పవర్:యూరియా కోసం ఎదురు చూస్తోన్న రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుభవార్త చెప్పారు. యూరియా సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలిస్తున్నాయని.. ఇందులో భాగంగానే వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని తెలిపారు. 2025, సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని చెప్పారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకుంటుందని.. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని తెలిపారు.

గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం కురిసిన విషయం తెలిసిందే. ఈ వర్షానికి రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో తీవ్రంగా పంట దెబ్బతిన్నది. ఈ క్రమంలో శుక్రవారం (ఆగస్ట్ 29) సాయంత్రంలోగా పంట నష్టంపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు మంత్రి తుమ్మల. బృందాలుగా ఏర్పడి జిల్లాలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు వరద ప్రభావిత జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు మంత్రి తుమ్మల.

## రుషికొండ భవనాలపై డిప్యూటీ సీఎం పవన్ కీలక వ్యాఖ్యలు..

హైదరాబాద్ పెన్ పవర్:ఏపీలో వైసీపీ హయాంలో నిర్మించిన వైజాగ్ రుషికొండ భవనాలపై జరిగిన హైడ్రామా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అప్పటి సీఎం జగన్ విలాసాల కోసం ఈ భవనాలు నిర్మిస్తున్నారని.. నిబంధనలు ఉల్లంఘించి పర్యావరణానికి హాని కలిగించేలా ఈ భవనాల నిర్మాణం చేపట్టారని అప్పటి ప్రతిపక్ష టీడీపీ, జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. 2024 ఎన్నికల్లో సైతం రుషికొండ భవనాల అంశంలో కూటమి నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీన్ కట్ చేస్తే.. రుషికొండ భవనాలు ప్రభుత్వ ఆస్తి అని స్వయంగా కూటమి నేతలే చెప్పే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రుషికొండ భవనాల విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. వైజాగ్ లోని రుషికొండ భవనాల్లో జనసేన క్యాడర్ తో సమావేశంలో పాల్గొన్న పవన్ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. రుషికొండ భవనాలు ప్రభుత్వ ఆస్తి అని.. టూరిజం శాఖ ఆస్తి అని అన్నారు పవన్. ఇకపై రుషికొండ ప్యాలెస్ లు అంటూ మాట్లాడుకోవడం అనవసరం అని అన్నారు పవన్. ఈ కట్టడాలను అద్భుత ఆదాయ వనరుగా మార్చాలని అన్నారు. 4 వందల 50 కోట్లు ఖర్చు చేసిన ఈ భవనాల నుంచి కనీసం 700 కోట్ల ఆదాయం వచ్చేలా చేయాలని అన్నారు పవన్. సంపద సృష్టికి ఈ కట్టడాలు ఒక అవకాశమని అన్నారు. సీతాలలానికి ముందే ఈ భవనాలను అందుబాటులోకి తేవాలని. డెస్టినేషన్ వెడ్డింగ్ లకు చాలా అనువుగా ఉంటుందని అన్నారు పవన్. దుబాయ్ MICE తరహాలోనే వైజాగ్ MICE గా ఈ భవనాలను మార్చుకోవచ్చని అన్నారు పవన్. ఈ అంశంపై జనసేన తరపున తీర్మానం చేసి సీఎం చంద్రబాబుకు ఇస్తామని అన్నారు డిప్యూటీ సీఎం పవన్. అప్పట్లో జగన్ సొంత ప్రయోజనాల కోసం కట్టుకున్నారంటూ ప్రచారం చేసిన పవన్ ఇప్పుడు రుషికొండ భవనాలు ప్రభుత్వ ఆస్తే అంటూ కామెంట్ చేయడం హాట్ టాపిక్ గా మారింది. మరి, పవన్ వ్యాఖ్యలపై టీడీపీ ఎలా స్పందిస్తుంది.. జనసేన చేసే తీర్మానంపై సీఎం చంద్రబాబు రియాక్షన్ ఎలా ఉంటుంది అన్నది వేచి చూడాలి.

# జియో ఐపీవోపై కీలక ప్రకటన చేసిన అంబానీ.. మార్కెట్లోకి ఎప్పుడంటే..?




హైదరాబాద్ పెన్ పవర్:భారత స్టాక్ మార్కెట్లో ఈక్విటీ ఇన్వెస్టర్లు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న రిలయన్స్ జియో ఐపీవో గురించి ముఖేష్ అంబానీ ఏజీఎంలో కీలక ప్రకటన చేశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ 48వ వార్షిక సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ అంబానీ 2026 మొదటి అర్ధభాగంలో రిలయన్స్ జియో ఐపీవో ఉంటుందని చెప్పారు. ఈ ఐపీవో భారత టెలికాం కంపెనీలో అత్యంత పెద్దదిగా ఉంటుందని స్పష్టం చేశారు అంబానీ.

ప్రస్తుతం జియో యూజర్ల సంఖ్య 50 కోట్లు దాటిందని చెప్పారు అంబానీ. జియో 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సమయంలో జియో ఫ్యామిలీ ఇంతపెద్దదిగా మారటంపై గర్వంగా ఉందని చెప్పారు. వచ్చే ఏడాది మార్కెట్లోకి రానున్న కంపెనీ ఐపీవో భారత రిటైల్, డిజిటల్ మార్కెట్లలో మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. రాబోతున్న జియో ఐపీవో దేశీయ ఇన్వెస్టర్లతో పాటు విదేశీ పెట్టుబడిదారులకు ఒక ఆకర్షణీయమైన అవకాశంగా ఉండనుందని చెప్పారు అంబానీ. రిలయన్స్ జియో ప్రపంచవ్యాప్తంగా తన వ్యాపారాలను విస్తరించడానికి సిద్ధంగా ఉందని, అడ్వాన్స్ 5G సేవల, AI ఆధారిత స్మార్ట్ సొల్యూషన్స్ అంతర్జాతీయ విస్తరణ ప్రణాళికల్లో ఉన్నట్లు ముఖేష్ చెప్పారు. అంబానీ ఆసక్తికరంగా చెప్పిన విషయాల్లో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 10% శాతం వృద్ధి సాధించే సామర్థ్యం ఉందని ఏజీఎంలో అనటమే. రిలయన్స్ కొత్త సాంకేతికతలతో, గ్రీన్ ఎనర్జీ, బయో సైన్స్, AI రంగంలో పెట్టుబడులతో దేశ ప్రతిష్టను మరింత పెంచేందుకు ప్రణాళికలు చేసుకుంటోందని రిలయన్స్ అధినేత చెప్పారు.

### AI కోసం ముఖేష్ అంబానీ కొత్త కంపెనీ.. అసలు రిలయన్స్ ఇంటెలిజెన్స్ ఏం చేస్తుందంటే..?

ముఖేష్ అంబానీ దేశంలోని అత్యంత విలువైన కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత. క్రూడ్ ఆయిల్ నుంచి టెలికాం వరకు అనేక వ్యాపారాల్లో విస్తరించిన రిలయన్స్ ఒక టెక్ సంస్థగా కూడా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మారుతున్న వ్యాపార అవసరాలను అందిపుచ్చుకునేందుకు అంబానీ రిటైల్ నుంచి టెక్ వరకు తన ఫోకస్ మార్చుతున్నారు. ఆగస్టు 29న జరిగిన రిలయన్స్ ఇండస్ట్రీస్ 48వ వార్షిక సర్వసభ్య సమావేశం లో ఆయన తన ఏఐ కలలకు సంబంధించిన కొత్త వ్యాపార ఆలోచనలను స్టేక్ హోల్డర్లకు వివరించారు. ఏఐలో రిలయన్స్ ముందుకు సాగేందుకు వీలుగా రిలయన్స్ ఇంటెలిజెన్స్ అనే కొత్త సబ్సిడరీ కంపెనీని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు ముఖేష్ అంబానీ. ఇది భారత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ముఖ్య పాత్ర పోషించనుందని వెల్లడించారు. రిలయన్స్ ఇంటెలిజెన్స్ సంస్థ గ్రీన్ ఎనర్జీపై ఆధారపడి, గిగావాట్ స్కేల్ పిల్లింగ్ ఏఐ రెడీ డేటా సెంటర్ల నిర్మించాలని నిర్ణయించింది. జామ్‌నగర్‌లో ఇండియన్ నేషనల్ AI ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఈ డేటా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నట్లు తేలింది. ఈ కొత్త ప్రణాళికతో రిలయన్స్ ప్రపంచంలోని ఉత్తమ సాంకేతిక కంపెనీలను, ఓపెన్ సోర్స్ కమ్యూనిటీలను కలుపుకొని %ూ×%లో రీసెర్చ్, అభివృద్ధికి దోహదపడేందుకు ప్రయత్నిస్తోంది. దీనికి తోడు రిలయన్స్ ఈ ఏఐ ప్లాట్‌ఫార్మ్‌ను తమ వ్యాపార సంస్థల్లో కూడా ప్రవేశపెట్టి ప్రయోజనం పొందాలని ప్రణాళికతో ముందుకు సాగుతోంది. భవిష్యత్తులో రిటైల్, టెలికాం, ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్ వ్యాపారాల్లో ఏఐని బ్లెండ్ చేయాలని చూస్తోంది. కొత్త కంపెనీ ఏర్పాటు ద్వారా రిలయన్స్ దేశంలో ఏఐ రంగాన్ని దూసుకెళ్లించే గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ముఖేష్ అంబానీ ఉద్దేశ్యంతో ఉన్నారు. ఇందులో భాగంగానే జామ్‌నగర్ లో డేటా సెంటర్లను అమెరికా దిగ్గజ చిప్ మేకర్ ఎన్వీడియాతో కలిసి నిర్మిస్తోంది రిలయన్స్ గ్రూప్. దీనికోసం అత్యాధునిక బ్లాక్వెల్ ఏఐ ప్రాసెసర్లు, సెమీకండక్టర్లను అక్కడ వినియోగించనున్నారు. ఈ ప్రాజెక్టును 2 ఏళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది రిలయన్స్. దీని ద్వారా ముఖేష్ అంబానీ సైతం ఈ డేటా సెంటర్ల నిర్మాణంతో జామ్‌నగర్‌ను ప్రపంచ ఏఐ పరిశోధనలో ఒక కీలక కేంద్రంగా తీర్చిదిద్దాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.

# ఉప్పల్?లో రెచ్చిపోయిన చైన్ స్నాచర్లు.. మహిళను బెదిరించి బంగారు పుస్తెల తాడు, చెవికమ్మలు చోరీ


హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ లో చైన్ స్నాచర్లు రెచ్చిపోయారు. పార్క్ లో వాకింగ్ చేస్తుంటే మహిళను బెదిరించి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. అంతటితో ఆగకుండా సెల్ ఫోన్ లాక్కెళ్లి మూసిలో పడేశారు. శుక్రవారం(ఆగస్టు 29) ఉప్పల్ భగాయత్ పరిధిలో జరిగిన ఈ ఘటనలో స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. వివరాల్లోకి వెళితే..

శుక్రవారం ఉదయం 8.30గంటల టైంలో ఉప్పల్ పరిధిలోని ఉప్పల్ భగాయత్ ప్రాంతంలోని ఓ పార్కులో ప్రవీణ(42) తన భర్తతో కలిసి వాకింగ్ చేస్తుండగా వెనకనుంచి వచ్చిన గుర్తుతెలియన వ్యక్తులు ఆమెను బెదిరించారు. భార్యభర్తలను కొట్టి మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెల తాడు, చెవి కమ్మలు లాక్కెళ్లారు చైన్ స్నాచర్లు. అంతేకాదు ప్రవీణ దగ్గర ఉన్న ఆపిల్




సెల్?ఫోన్ లాక్కొని మూసిలో వేసినట్లు తెలుస్తుంది. షాక్ నుంచి తేరుకున్న ప్రవీణ, ఆమె భర్త వెంటనే 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రవీణ ఫిర్యాదు మేరకు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా చైన్ స్నాచర్లను పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు రాచకొండ పోలీసులు.

## సెప్టెంబర్ నెలలో చంద్ర, సూర్య గ్రహణాలు.. ఏయే తేదీల్లో ఏ సమయంలో వస్తున్నాయో తెలుసుకోండి..!



హైదరాబాద్ పెన్ పవర్: సెప్టెంబర్ నెలలో పలు పండుగలతో పాటు.. ఒకే నెలలో చంద్రగ్రహణం… సూర్యగ్రహణం రెండు ఏర్పడబోతున్నా యని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఏ రోజు .. ఏ గ్రహణం.. ఏ సమయంలో ఏర్పడుతుంది.. భారతదేశంలో కనపడుతుందా.. లేదా.. జ్యోతిష్య పండితులు తెలిపిన వివరాల ప్రకారం సూతకాలం ఎంత సమయం ఉంటుంది.. మొదలగు వివరాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.

సెప్టెంబర్ నెలలో రెండు గ్రహణాలు ఉంటాయి. వాటిలో ఒకటి సూర్యగ్రహణం, మరొకటి చంద్రగ్రహణాలు సంభవించనున్నాయి.

మొదటిది సంపూర్ణ చంద్రగ్రహణం ( సెప్టెంబర్? 7) : భాద్రపద మాసం శుక్ల పక్ష పౌర్ణమి రోజున .. సెప్టెంబర్? 7న సంపూర్ణ చంద్రగ్రహణం సంభవిస్తుంది. ఈ గ్రహణం రాత్రి 9:58కి మొదలై, సెప్టెంబర్ 8 తెల్లవారుజామున 1:26 వరకు ఉంటుంది. గ్రహణ వ్యవధి మొత్తం 3.28 నిమిషాలు. సెప్టెంబర్ 7 రాత్రి 11:42 గంటలకు చంద్రుడు సంపూర్ణంగా కనపడదు. సంపూర్ణ చంద్ర గ్రహణం సెప్టెంబర్ 8 తెల్లవారుజామున 1:26కు ముగుస్తుంది. ఈ గ్రహణం భారతదేశంలో కనపడుతుంది. కనుక సూతక కాలం చెల్లుతుంది. గ్రహణ సమయంలో మంత్రాలను జపించడం, దానధర్మాలు చేస్తే మంచి ఫలితం ఇస్తుందని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. .

పాక్షిక సూర్య గ్రహణం( సెప్టెంబర్ 21 ): సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 న రాత్రి 10.59 గంటల నుంచి తెల్లవారుజామున 3:23 గంటల వరకు ఏర్పడనుంది. శాస్త్రవేత్తలు తెలిపిన వివరాల ప్రకారం సూర్య గ్రహణం ఆస్ట్రేలియా, అంటార్కిటికా, పసిఫిక్ మహాసముద్రం, అట్లాంటిక్ తదితర ప్రాంతాల్లో మాత్రమే కనిపిస్తుంది. ఈ సూర్య గ్రహణం భారతదేశంలో కనిపించదు. కాబట్టి సెప్టెంబర్? 21న ఏర్పడే సూర్యగ్రహణం సూత కాలం మనకు వర్తించదు. కానీ.. పవిత్ర నదీ స్నానం చేయాలి లేదా గంగాజలంతో కలిపి స్నానం చేస్తే గ్రహణ దోషాలు తొలగిపోతాయని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు.

## గుడ్ న్యూస్: ఈ రూట్లలో వెళ్లే వందేభారత్ ఎక్స్ ప్రెస్ కోచ్ ల సంఖ్య పెరిగింది.. !

హైదరాబాద్ పెన్ పవర్: ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది రైల్వే శాఖ. వందే భారత్ ఎక్స్ ప్రెస్ కు డిమాండ్ పెరుగుతున్న క్రమంలో కీలక నిర్ణయం తీసుకుంది రైల్వే శాఖ. డిమాండ్ ఎక్కువగా ఉన్న రూట్లలో వందే భారత్ ఎక్స్ ప్రెస్ కోచ్ ల సంఖ్యను పెంచింది రైల్వే శాఖ. రైల్వే శాఖ తాజా నిర్ణయంతో ప్రయాణికులకు బిగ్ రిలీఫ్ లభించిందని చెప్పాలి. ప్రస్తుతం మూడు రూట్లలో 16 కోచ్‌లతో, నాలుగు మార్గాల్లో 8 కోచ్‌లతో వందేభారత్ రైళ్లు నడుస్తుండగా.. 16 కోచ్‌ల రైళ్లు 20 కోచ్‌లకు, 8 కోచ్‌ల రైళ్లు 16 కోచ్‌లకు పెంచనున్నట్లు తెలిపింది రైల్వే శాఖ.

మంగళూరు సెంట్రల్-తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్-తిరునల్వేలి, సికింద్రాబాద్-తిరుపతి మార్గాల్లో 16 కోచ్ లతో వందేభారత్ రైళ్లు ఇప్పటికే నడుస్తుండగా.. వీటిని త్వరలో 20 కోచ్‌లకు పెంచాలని నిర్ణయించింది రైల్వే శాఖ. మిగతా నాలుగు రూట్లలో 8 కోచ్‌లతో వందేభారత్‌లు నడుస్తుండగా.. వాటిని 16 కోచ్‌లకు అప్‌గ్రేడ్ చేయనున్నట్లు తెలుస్తోంది.

**కోచ్ ల సంఖ్య పెరగనున్న వందే భారత్ రైళ్లు ఇవే:**

సికింద్రాబాద్-తిరుపతి, మంగళూరు సెంట్రల్-తిరువనంతపురం
చెన్నై ఎగ్మోర్-తిరునల్వేలి, మదురై-బెంగళూరు కంటోన్మెంట్
దేవ్‌గఢ్-వారణాసి, హవ్‌డా-రౌర్కెలా, ఇండోర్-నాగ్‌పూర్

అంతే కాకుండా.. రానున్న రోజుల్లో కొత్తగా 20 కోచ్ ల వందే భారత్ రైళ్లు ప్రారంభించనున్నట్లు తెలిపింది రైల్వే శాఖ.కొత్త 8, 16 కోచ్‌ల రైళ్లు మరో కొత్త మార్గాల్లో నడవనున్నాయని తెలిపింది రైల్వే శాఖ.

# సెప్టెంబర్‌లో మారుతున్న రూల్స్.. ఆధార్ నుంచి క్రెడిట్ కార్డ్స్ వరకు.. తప్పక తెలుసుకోండి..




హైదరాబాద్ పెన్ పవర్: ప్రతినెల మాదిరిగా సెప్టెంబర్ 2025 నుంచి కొన్ని కీలకమైన మార్పులు వస్తున్నాయి. వీటి అమలుతో ఆర్థికంగా ప్రజలపై ఉండే ప్రభావం గురించి ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా తెలుసుకోవటం ముఖ్యం. బ్యాంకింగ్, ప్రభుత్వ సేవల నుంచి ఆర్థిక సంస్థలు, పన్ను విషయంలో అమలులోకి వస్తున్న కొత్త రూల్స్ ఎలా ప్రభావాన్ని చూపిస్తాయనే విషయం తప్పక తెలుసుకోవాలి ప్రజలు. ముందుగా ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలుకు సంబంధించి వాస్తవ డెడ్ లైన్ సెప్టెంబర్ 15కి మార్చబడినందున గడువులోపు ఐటీఆర్ ఫైల్ చేయటం కీలకమని గుర్తుంచుకోండి. అకౌంట్స్ ఆడిటింగ్ అక్కర్లేని పన్ను చెల్లింపుదారులకు ఈ రిటర్న్ ఫైలింగ్ గడువు చివరి తేదీ అక్టోబర్ 31, 2025 అను గుర్తుంచుకోండి.

కొత్త నెలలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన కీలక అంశం ఒకటి ఉంది. కొత్త పెన్షన్ విధానం కింద ఉన్న వ్యక్తులు యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ కిందకు మారేందుకు ఎంపిక చివరి గడువు సెప్టెంబర్ 30తో ముగుస్తుందని ఉద్యోగులు గమనించాలి.

సెప్టెంబర్ 1 నుంచి ఇండియన్ పోస్టల్ డిపార్ట్మెంట్ రిజిస్టర్డ్ పోస్ట్ సేవలను కూడా స్పీడ్ పోస్టులో కలిపేస్తుందని గమనించాలి. దీంతో దేశంలో ఎక్కడికైనా మీరు రిజిస్టర్డ్ పోస్ట్ పంపితే అది స్పీడ్ పోస్ట్ కింద డెలివరీ చేయబడుతుందని గమనించాలి.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకింగ్ సంస్థ స్టేట్ బ్యాంక్ కొన్ని ఎంపిక చేసిన క్రెడిట్ కార్డుల రూల్స్ సెప్టెంబర్ 1 నుంచి మారతాయని యూజర్లకు వెల్లడించింది. దీంతో వారు పొందుతున్న రివార్డ్ పాయింట్స్ ప్రోగ్రామ్ లో మార్పులు రాబోతున్నాయి. డిజిటల్ గేమ్స్, ప్రభుత్వ వెబ్ సైట్లలో చేసే పేమెంట్స్ పై కార్డుదారులు ఎలాంటి రివార్డ్ పాయింట్స్ పొందరని ఎస్బీఐ తెలిపింది.

ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకింగ్ సంస్థలు ఇండియన్ బ్యాంక్ 444 రోజుల, 555 రోజుల.. , ఐడిబిఐ బ్యాంక్స్ 444 రోజుల, 555 రోజుల, 700 రోజుల కాలానికి చేసే స్పెషల్ ఫిక్స్ డ్ డిపాజిట్లను కేవలం సెప్టెంబర్ 30 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపాయి.

ఇక చివరిగా దేశంలోని ప్రజలు తమ ఆధార్ వివరాలను అప్ డేట్ చేసుకునేందుకు ఉచిత సౌకర్యాన్ని 3 నెలల పాటు పొడిగిస్తున్నట్లు యూఐడీఏఐ వెల్లడించింది. కార్డులోని వివరాల్లో ఉండే తప్పులను సరిదిద్దటానికి ఇది అవసరమని సంస్థ వెల్లడించింది.

# ఇంట్లో ఎలాంటి మొక్కలు పెంచుకోవాలి.. ప్రహరీ గోడను ఎంత ఎత్తులో కట్టుకుంటే మంచిది..





హైదరాబాద్ పెన్ పవర్:ఇంట్లో ఎలాంటి మొక్కలు పెంచుకోవాలి.. ముళ్లు ఉన్న మొక్కలను పెంచుకుంటే నష్టాలుంటాయా…? ప్రహరీ గోడ విషయంలో ఎలాంటి వాస్తు పాటించాలి.. వాస్తు కన్సల్టెంట్? కాశీనాథుని శ్రీనివాస్? సూచిస్తున్న సలహాలను గురించి తెలుసుకుందాం. . !

**ప్రశ్న:** గార్డెన్? లో ఏ రకమైన మొక్కలు పెంచాలి? ఏ రకమైన మొక్కలు గార్డెన్లో పెంచకూడదు?ముళ్ల చెట్లను పెంచకూడదంటారు నిజమేనా? ఇంట్లో మంచి జరగాలంటే ఏరకమైన మొక్కలు పెంచాలి?…


**జవాబు :** ఫామ్ హౌజ్? లో ఎలాంటి మొక్కలైనా పెంచుకోవచ్చు. కానీ, ఇంటి డాబాపైన, గార్డెన్? లో పెంచుకునే మొక్కల విషయంలో కొన్ని రూల్స్ పాటిస్తే మంచిది. పండ్లు, పూలు, కూరగాయల చెట్లు పెంచుకోవచ్చు. వాటిలో బొప్పాయి, ములక్కాడ చెట్లు పెంచుకోకపోవడమే మంచిది. అలాగే ముళ్ల చెట్లు కూడా పెంచకూడదు. పెరట్లోని పండ్లు.. పూలు దేవుడికి సమర్పిస్తే చాలా మంచిది.

**ప్రశ్న:** ప్రహరీ గేట్ల విషయంలో వాస్తు నియమాలేంటి? ప్రహరీ గోడ, గేట్ల విషయంలో వాస్తు నియమాలేంటి?

**జవాబు:** ఇంటికే కాదు.. ప్రహరీ గేట్ల విషయంలో కూడా వాస్తు పాటించాలి. నాలుగు వైపులా సమానమైన ఎత్తులో ప్రహరీ కట్టుకోకూడదు. దక్షిణం, పడమర వైపు ఆరు అడుగుల ఎత్తులో… తూర్పు ఉత్తరం దానికంటే ఒకటి లేదా రెండు అడుగులు తక్కువ ఎత్తు ఉండేలా ప్రహరీ కట్టుకోవాలి. దక్షిణ, పడమర వైపు ఎత్తుగా ఉండే ప్రహరీ, తూర్పు, ఉత్తరం వైపు ఎత్తు తక్కువగా ఉండే. ప్రహరీ కట్టుకోవడం మంచిదని వాస్తు కన్సల్టెంట్ కాశీనాథుని శ్రీనివాస్ చెబుతున్నారు.

# ప్రైవేట్ సెక్టార్ వర్కింగ్ టైం10 గంటలకు పెంచే ప్లాన్‌లో మహారాష్ట్ర సర్కార్.. కార్మిక సంఘాలు ఫైర్..!



**హైదరాబాద్ పెన్ పవర్:**ఇప్పటికే పనిగంటల విషయంలో దేశవ్యాప్తంగా పెద్ద చర్చ కొనసాగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు తమ పౌరులకు వారానికి పనిగంటలను అలాగే పని రోజులను కూడా తగ్గిస్తూ పోతూ వర్క్ లైఫ్ బ్యాలెన్స్ గురించి ఆలోచిస్తుంటే మరోపక్క భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో పని గంటల పెంపులకు అక్కడి ప్రభుత్వాలు ఆమోదం తెలపటం చర్చనీయాంశంగా మారింది. తాజాగా మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ సెక్టార్ ఉద్యోగుల రోజువారీ పని గంటలను ప్రస్తుతం ఉన్న 9 గంటల నుంచి 10 గంటల వరకు పెంచేందుకు ప్లాన్ చేస్తోంది. ఈ ప్రతిపాదన మహారాష్ట్ర షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం, 2017లో మార్పులు చేసేందుకు ఓ ప్రణాళికగా ఉంది. అయితే ఈ మార్పులకు ముందుగా క్యాబినెట్ ఆమోదం పొందాల్సి ఉండగా చర్చలు ప్రాథమిక దశలో ఉన్నట్లు తెలుస్తోంది. మూడు నెలల వ్యవధిలో 125 గంటలుగా ఉన్న ఓవర్‌టైమ్ పరిమితిని 144 గంటల వరకు పెంచే ఆలోచనలో మహారాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలుస్తోంది. అలాగే ప్రస్తుత చట్ట ప్రకారం 10 మందితో మొదలయ్యే సంస్థలకు నిబంధనలు వర్తిస్తుండగా.. కొత్త ప్రపోజల్ ప్రకారం 20 మంది పనిచేస్తున్న సంస్థలకు కూడా పనిగంటల పెంపు వర్తించేలా ప్రతిపాదన కూడా ఉంది. అయితే ఉద్యోగుల సేఫ్టీ, ఉత్పాదకత కోసం పని గంటల సమయంలో బ్రేక్‌లు తప్పనిసరిగా ఫాలో అవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. మహిళలకు కూడా నైట్ షిఫ్టులకు అనుమతులు ఇవ్వడం వల్ల ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని మహారాష్ట్ర సర్కార్ భావిస్తోంది. కొత్త రూల్స్ తీసుకురావటం ద్వారా అంతర్జాతీయంగా పాటిస్తున్న ప్రమాణాలను దేశంలోని పాత నియంత్రణలకు మధ్య వ్యత్యాసాన్ని తొలగించాలని మహారాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అలాగే ఉద్యోగుల పనితీరు మెరుగుదలకి, వ్యాపారాల్లో సౌలభ్యాలను కల్పించటం లక్ష్యంగా ఉంది. అయితే ఇప్పటికీ ఈ ప్రతిపాదనపై ముఖ్యమైన వివరాలు పరిశీలనలో ఉన్నాయని వెల్లడైంది. మహారాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనిగంటల పెంపుపై కొన్ని కార్మిక సంఘాలు, రాజకీయ నాయకులతో పాటు ప్రజల నుంచి వ్యతిరేకత వినిపిస్తోంది. ఈ నిర్ణయం ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని వారు అంటున్నారు. అనవసరంగా ఎక్కువ గంటలు పని చేయవలసి రావడం, అధిక ఒత్తిడితి ఆరోగ్య సమస్యలు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# టీఆర్‌పీ రేటింగ్స్: తెలుగు టీవీ/న్యూస్ చానెల్స్ రంగంలో పెరిగిన పోటీ



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగు టెలివిజన్ రంగంలో 33వ వారపు టీఆర్‌పీ రేటింగ్స్‌లో అనేక ఆసక్తికరమైన మార్పులు చోటుచేసుకున్నాయి. న్యూస్ ఛానెల్స్, సీరియల్స్ విభాగాల్లో కొత్త పోటీ వాతావరణం నెలకొనగా, కొన్ని ఛానెల్స్, సీరియల్స్ అనూహ్యమైన ఫలితాలను సాధించాయి.

**న్యూస్ ఛానెల్స్: స్థిరత్వం, సంచలనం**

న్యూస్ ఛానెల్స్ రేటింగ్‌లలో టీవీ9 తన నంబర్ వన్ స్థానాన్ని మరోసారి నిలబెట్టుకుంది. . గత 15 సంవత్సరాలుగా అగ్రస్థానంలో ఉన్న ఈ ఛానెల్, ఈ వారం కూడా ప్రేక్షకుల ఆదరణను పొందింది. ఎన్టీవీ రెండో స్థానంలో.. టీవీ5 మూడో స్థానంలో నిలిచాయి. ఈ వారం రేటింగ్‌లలో అతిపెద్ద సంచలనం ఏబీఎన్-ఆంధ్రజ్యోతిది. సాధారణంగా ఐదో, ఆరో స్థానాల్లో ఉండే ఈ ఛానెల్.. ఈసారి ఏకంగా నాలుగో స్థానానికి దూసుకెళ్లింది. ఇది మీడియా వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇది కేవలం రాజకీయ మద్దతుతో కాకుండా కంటెంట్ నాణ్యతతో కూడా ప్రేక్షకుల ఆదరణ పొందవచ్చని నిరూపించింది.

సాక్షి ఛానెల్ మాత్రం నిరాశపరిచింది, ఏడో స్థానంలో నిలిచింది. 10టీవీ, వి6 వంటి ఛానెల్స్ సాక్షిని అధిగమించడం గమనార్హం. హైదరాబాద్ నగరంలో కూడా టీవీ9 మొదటి స్థానంలో.. టీవీ5 రెండో స్థానంలో నిలవగా.. ఏబీఎన్ మూడో స్థానానికి చేరుకోవడం విశేషం. ఈ ఫలితాలు రాబోయే రోజుల్లో న్యూస్ ఛానెల్స్‌లో పోటీ మరింత తీవ్రంగా మారవచ్చని సూచిస్తున్నాయి.

**సీరియల్స్: స్టార్ మా ఆధిపత్యం, కార్తీకదీపం 2 రికార్డు**

టీవీ సీరియల్స్ విభాగంలో స్టార్ మా తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఈ వారం కార్తీకదీపం 2 సీరియల్ చరిత్ర సృష్టించింది. ఏకంగా 15.25 రేటింగ్ సాధించి తెలుగు టీవీ సీరియల్స్ చరిత్రలో కొత్త మైలురాయిని నమోదు చేసింది. అర్బన్ రేటింగ్‌లో సైతం 11.74తో అగ్రస్థానంలో ఉంది. . ఈ అద్భుతమైన విజయం ప్రేక్షకులు కథా నాణ్యత, కొత్తదనాన్ని కోరుకుంటున్నారని స్పష్టం చేసింది. మరోవైపు ఇల్లు ఇల్లాలు పిల్లలు (14.58), ఇంటింటి రామాయణం (13.34) కూడా మంచి రేటింగ్‌లతో వరుసగా రెండో, మూడో స్థానాల్లో నిలిచాయి. గుండె నిండా గుడి గంటలు (12.65), చిన్ని (10.18) సైతం టాప్ 5లో చోటు దక్కించుకున్నాయి.

జీ తెలుగు కూడా స్టార్ మాకు గట్టి పోటీ ఇస్తోంది. ఈ వారం టాప్ 10లో నాలుగు జీ తెలుగు సీరియల్స్ నిలిచాయి. చామంతి (8.32), జగద్ధాత్రి (7.94), మేఘ సందేశం (7.56), జయం (7.32) మంచి రేటింగ్‌లను సాధించి తమ సత్తా చాటాయి. అయితే, గతంలో మంచి రేటింగ్‌లు సాధించిన బ్రహ్మముడి మాత్రం ఈ వారం 6.88 రేటింగ్‌కు పడిపోయింది.

**విశ్లేషణ, భవిష్యత్ దిశ**

ఈ వారం టీఆర్‌పీ రేటింగ్‌లు తెలుగు టెలివిజన్ రంగంలో మార్పులకు సంకేతాలు పలికాయి. ప్రేక్షకులు కేవలం అలవాటుగా కాకుండా కంటెంట్ నాణ్యత, విశ్వసనీయత ఆధారంగా తమ ఎంపికలను చేసుకుంటున్నారని స్పష్టమైంది. న్యూస్ ఛానెల్స్‌లో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి పురోగతి, సీరియల్స్‌లో కార్తీకదీపం 2 సృష్టించిన రికార్డులు దీనికి ఉదాహరణలు. జీ తెలుగు కూడా నెమ్మదిగా స్టార్ మాకు పోటీగా ఎదుగుతోంది. రాబోయే వారాల్లో ఈ పోటీ మరింత ఆసక్తికరంగా మారడం ఖాయం.

# కుండపోత తప్పదు.. ప్రయాణాలు రద్దు చేసుకోండి

**హైదరాబాద్ పెన్ పవర్:**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఈరోజు కూడా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్.. ఇంకొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించింది. అదే సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశముందని కూడా హెచ్చరికలు జారీ చేసింది. దీంతో తెలంగాణలో ఈరోజు మెదక్, కామారెడ్డి జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. జెఎన్టీయూ పరిధిలో జరిగే అన్ని పరీక్షలను వాయిదా వేశారు.




**భారీగా ఆస్తి నష్టం...**

భారీ వర్షాలకు తెలంగాణలో తీవ్రంగా నష్టం జరిగింది. భారీగా ఆస్తి, పంట నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమిక అంచనాలను రూపొందించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వర్షం పడటంతో మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. మెదక్, కామారెడ్డి, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో భారీ వర్షం పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. సూర్యాపేట్, యాదాద్రి భువనగిరి, వరంతల్, సిద్దిపేట్, నిజామాబాద్, నిర్మల్, నల్గొండ, ములుగు, మహబూబాబాద్ ఖమ్మం, కామారెడ్డి, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, హన్మకొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వర్షం కురిసే అవకాశముందని కూడా వాతావరణ శాఖ తెలిపింది.

**ఈ జిల్లాల్లో భారీ వర్షాలు...**

అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లోనూ నేడు భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. గుంటూరు, కృష్ణా, పల్నాడు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. తీరం వెంట బలమైన ఈదురుగాలులు వీస్తాయని, గంటకు యాభై నుంచి అరవై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. మత్స్యకారులు చేపలవేటకు వెళ్లవద్దని సూచించింది. అలాగే కాల్వలు, వాగులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నందున ఎవరూ వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అవసరమైతే తప్ప ప్రయాణాలు కూడా రద్దు చేసుకోవాలని పేర్కొంది.

# సెప్టెంబర్ నెలలో వచ్చే పండుగలు ఇవే.. బోలెడు సెలవులు కూడా వచ్చాయ్..!




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆగస్టు ( 2025) నెల చివరికొచ్చింది. మరో రెండు రోజుల్లో ( ఆగస్టు 29 నాటికి) సెప్టెంబర్? నెల ప్రారంభం కానుంది. ఈ నెలలోనే బాద్రపదమాసం ముగిసి.. ఆశ్వయుజ మాసం ప్రారంభమవుతుంది. ఈ నెలలో అనేక పండుగలతో పాటు సెలవులు కూడా ఉన్నాయి. సెప్టెంబర్? లో ఓనం పండుగ.. వినాయక నిమజ్జనం.. పితృపక్షం.. చంద్రగ్రహణం సూర్యగ్రహణం.. సూర్యగ్రహణం.. బతుకమ్మ పండుగ రాబోతున్నాయి. ఏ పండుగ ఏ తేది వచ్చిందో ఈ స్టోరీలో తెలుసుకుందాం. . .

**సెప్టెంబర్ 2 :** రామ్? దేవ్?జయంతి.... ఈపండుగను రాజస్థాన్ లో జరుపుకుంటారు. ఆ రోజున రాజస్థాన్? లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు. ఇంట్లో ప్రత్యేక భోజనం తయారు చేసి ఆయనకు నైవేద్యం పెడతారు. ఈ రోజున భక్తులు ఆలయంలో బొమ్మ చెక్క గుర్రాలకు కొత్త బట్టలు ఇస్తారు. ఆయన సమాధి స్థల్ సమీపంలో ఒక మెగా ఫెస్ట్ నిర్వహిస్తారు.

**సెప్టెంబర్ 3:** ఏకాదశి.. ఈ రోజున లక్ష్మీనారాయణులను పూజిస్తారు... ఉపవాసం ఉంటారు.

**సెప్టెంబర్ 4 :** ఓనమ్.. ?కేరళ వాసులు ఈ పండుగను వైభవంగా జరుపుకుంటారు. ఈ పండుగను జీవితంలో ఆనందం, శ్రేయస్సుకి, సౌభ్రాతృత్వానికి, సౌభాగ్యానికి, ఐక్యతకు చిహ్నంగా భావిస్తారు.

**సెప్టెంబర్ 4 :** ఈద్ మిలాద్ ఉన్ నబి: ఇస్లాం మతంలో ఎంతో విశిష్టత కలిగిన ఈద్ మిలాద్-ఉన్-నబీ పండుగ ఈ ఏడాది సెప్టెంబర్ 4న జరుపుకోనున్నారు. ఇస్లాం మతాన్ని స్థాపించిన చివరి ప్రవక్త అయిన ముహమ్మద్ పుట్టిన రోజునే ఈ ఈద్ మిలాద్-ఉన్-నబీ పండుగగా జరుపుకుంటారు. ఈ పండుగను మవ్లీద్ అని కూడా పిలుస్తారు.

**సెప్టెంబర్ 5:** ఉపాధ్యాయుల దినోత్సవం.. పాఠశాలలను సుందరంగా అలంకరించి.. విద్యార్థులే టీచర్లుగా మారి పాఠాలు చెబుతుతారు.

**సెప్టెంబర్ 6 :** గణేష్ నిమజ్జనం.. అనంత చతుర్దశి .. ఈ రోజున శ్రీమహావిష్ణువుతో పాటు లక్ష్మీదేవిని కూడా భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. రక్షా సూత్రం కూడా కడతారు. ఈ రోజున లక్ష్మీనారాయణులను పూజించడం వల్ల జీవితంలో సుఖసంతోషాలు, సిరిసంపదలు, సౌభాగ్యం లభిస్తాయని పండితులు చెబుతున్నారు.

**సెప్టెంబర్ 7:** చంద్ర గ్రహణం

**సెప్టెంబర్ 8 :** పితృపక్షం ప్రారంభం.. బాద్రపదమాసం కృష్ణ పక్షంలో పితృదేవతలు కాలం చేసిన తిథి రోజున తర్పణాలు వదులుతారు. ఒక వేళ తెలియకపోయినా..ఏదేని కారణం వలన తర్పణాలు వదలకపోయినా.. అమావాస్య రోజున పితృదేవతలందరికి వదులుతారు.

**సెప్టెంబర్ 21..** మహాలయ అమావాస్య.. ఈ రోజున పితృదేవతలందరికి.. గురువుకు. పిండ ప్రదానం చేస్తారు.

**సెప్టెంబర్ 21 :** భాద్రపద అమావాస్య రోజు... సూర్యగ్రహణం

**సెప్టెంబర్ 22:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం ( బతుకమ్మ పండుగ ప్రారంభం)

**సెప్టెంబర్ 29 :** - మూలా నక్షత్రం రోజున శ్రీసరస్వతి దేవిపూజ

**సెప్టెంబర్ 30 :** దుర్గాష్టమి .. శ్రీ దుర్గా దేవి పూజ